సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 05, జూలై 2024 పేజీలు - 8

# దొడ్డి కొమరయ్య చిత్రపటానికి నివాళులర్పించిన అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



**నల్గొండ జిల్లా బ్యూరో**

తెలంగాణ సాయుధ పోరాటం అనగానే గుర్తుకు వచ్చేది దొడ్డి కొమరయ్య అని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిగతా 2లో









# కోదాడను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

## పనుల్లో రాజీ పడొద్దు
## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పటేల్, మాజీ ఎమ్మెల్యే చందర్‌రావుతో కలిసి పాల్గొని మాట్లాడారు. పట్టణంలో రూ. 20 కోట్లకు పైగా పనులకు శ్రీకారం చుట్టారు. మినీ ట్యాంక్ బండ్ కోసం రూ. 8 కోట్ల పనులకు నిబంధనల ప్రకారం టెండర్ పిలిచి పనులు చేయించాలని కోరారు. రూ. 6 కోట్లతో టౌన్ హాల్ నిర్మాణం, రూ. 50 లక్షలతో ఖమ్మం క్రాస్ రోడ్డును రింగ్ రోడ్డు మాదిరిగా అభివృద్ధి, రూ. 1.1 కోట్లతో ముఖ ద్వారాలు, రూ. 4.4 కోట్లతో ఔట్‌పాల్ డ్రైన్ పనులపై చర్చించారు. ఇస్లాం మతస్తుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. కమిషనర్ రమాదేవి, అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఈఈ ప్రసాద్, చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**అనంతగిరిలో ప్రభుత్వ కార్యాలయాలకు శంకుస్థాపనలు**

అనంతగిరిలో తహశీల్దార్, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్ కార్యాలయాల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి మంత్రి ఉత్తమ్ శంకుస్థాపనలు చేశారు. అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఆర్డీఓ సూర్యనారాయణ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

### యూత్ కాంగ్రేస్ నాయకులకు

# జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : యూత్ కాంగ్రేస్ నాయకులకు రాబోయో రోజులలో కాంగ్రేస్ పార్టీలో చాలా అవకాశాలు ఉన్నాయని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెల్పారు.యూత్ కాంగ్రేస్ నాయకులు బింగి నరేష్,మహేందర్ జన్మదినం సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వారికి శాలువాలు కప్పిచకేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెల్పారు.ఈ కార్యక్రమములో భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు,ప్రమోద్ కుమార్,తంగళ్లపల్లి రవి కుమార్,బర్రె జహంగీర్ తదితరులు పాల్గోన్నారు.

# 22.73 కోట్ల నిధులతో నిర్మాణాల శంకుస్థాపన చేసిన మంత్రి ఉత్తమ్

వివరాలు 8లో

# జిల్లాలో పలు పోలీస్ స్టేషన్‌లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

## హైవే వెంట రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ పరిశీలన



**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ సబ్ డివిజన్ పరిధిలోని చిట్యాల, నార్క ట్‌పల్లి, కట్టంగూర్ నకిరేకల్, కేతేపల్లి, పోలీస్ స్టేషన్ లను సందర్శించి సిబ్బంది పనితీరు, స్థితిగతులును గురించి ఎస్సైలను అడిగి తెలుసుకొని, రిసెప్షన్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్‌హెచ్‌ఓ, రూమ్ తదితర ప్రదేశాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీ లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం లేకుండా తక్షణమే స్పందిస్తూ న్యాయం జరిగేలా పనిచేయాలన్నారు. హైవే వెంట దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి పెట్రోలింగ్ నిర్వహించాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపార సముదాయాల నిర్వహకులకు అవగాహన కల్పించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని ఆదేశించారు. హైవే వెంట అక్రమ గంజాయి రవణా జరగకుండా అను నిత్యం నిఘా ఏర్పాటు చేసి నిత్యం తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మార్యదాపూర్వకంగా వ్యవహరించి త గు న్యాయం జరిగేలా పనిచేయాలని, సామాన్యుడు పోలీస్ స్టేషన్‌కు వస్తే తగు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలగజేసేలా పని చేయాలని, అప్పుడే ప్రజలలో పోలీస్ శాఖపై నమ్మకం కలుగుతుందని అన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రధాన చౌరస్తాలో రేడియం స్టిక్కర్లతో కలిగిన భారీ కేడ్లను, కీలకమైన కూడళ్ల వద్ద లైటింగ్, వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి, చిట్యాల సిఐ నాగరాజు, నకిరేకల్ సిఐ రాజశేఖర్, చిట్యాల యస్ఐ సైదా బాబు, నార్కట్‌పల్లి ఎస్ఐ అంతిరెడ్డి, కట్టంగూర్ ఎస్ఐ శ్రీను, కేతేపల్లి యస్ఐ శివతేజ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

సూర్య



# దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు



బీబీనగర్,మేజర్,న్యూస్ః తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని ప్రపంచాలనికి చాటి చెప్పాలని దొడ్డి కొమురయ్య కమిటి అధ్యక్షులు సోము రమేష్ కురుమ అన్నారు.గురువారం దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలో కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సోము రమేష్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తికోసం ఉద్యమాన్ని ప్రారంభించి నిజం దురాగతాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో తెలంగాణ గడ్డపై తొలి అమరుడయ్యారన్నారు.గొల్లకుర్మలు దొడ్డి కొమురయ్య స్ఫూర్తిలో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జాన సత్యనారాయణ కురుమ,నాయకులు మంగ అశోక్,సోమ ముత్యాలు, శ్రీశైలం, నరేందర్,బింగి చంద్రశేఖర్,డబ్బరాజి రాజేశ్వర్ పాల్గొన్నారు.

**భువనగిరి :** జిఎంపిఎస్ ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలో అయన చిత్ర పటానికి




పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు.ఈ సందర్భంగా సంతోష్ మాటలాడుతు నిజాం రాజుల నిరంకుశ పాలన నుండి,వారికి తొత్తులుగా మారిన దొరల పాలన నుండి ,దొరల ప్రైవేట్ సైనం అయిన రజాకారుల నుండి విముక్తి కొసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండ ప్రాణాలను అర్పించిన దొడ్డి కొమరయ్య ఆశయాలను నేటి తరము వారికి తెలియపరచవలసిన అవసరం ఎంతైన కలదని అన్నారు.ఈ కార్యక్రమములో తెలంగాణ భగత్‌సింగ్ దొడ్డి కొమరయ్య విగ్రహలను ఊరురా ప్రతిష్టంప చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో జిఎంపిఎస్ కమీటి సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి భూక్య మోహన్ నాయక్ తదితరులు పాల్గోన్నారు.

**భువనగిరి :** వీర తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి




కొమరయ్య అని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి మద్దెపురం రాజు తెల్పారు.ఈ సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు.అనంతరం మాటలాడుతు అయన చేసిన సేవకు,ప్రతి గ్రామములో అయన విగ్రాహలను ఏర్పాటు చేయవలసిన అవశ్యకత రాష్ట్ర ప్రభుత్వం పైన కలదని తెల్పారు.ఈ మహనీయుని త్సవాలను,వర్దంతి వేడుకల ను ప్రభుత్వం ఈధికారికంగా చేయాలని డిమాండ్ చేసారు.దొడ్డి కొమరయ్య సాంస్కృతిక కేంద్రం కోసం రెండు ఎకరాల స్దలం ఇవ్వాలని కోరారు.హైద్రాబాద్ సంస్దానంలో పటేల్, పట్వారీలు ప్రజలపై నిర్బంధంగా భూమి శిస్తు వసుళ్లు,వెట్టి చాకిరికి వ్యతిరేఖంగా మట్టి మనిషులు సైతం మరతుపాకులు చెతబట్టి అణచివేతకు వ్యతిరేఖంగా పోరాడి ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప నాయకుడు అని కొనియాడినారు.వారి పోరాట సృతితో నేటి యువత పాలక వర్గాలు అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో వృత్తిదారుల జిల్లా సంఘం కన్వీనర్ మాటూరి బాలరాజు,బండారు నరసింహ, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ,ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం, ఎల్లముల సత్యనారాయణ,కొండె శ్రీశైలం,మద్దెపురం బాలనర్సింహ,జిల్లా కమీటి సభ్యులు పాక జహంగీర్,రేకల శ్రీనివాస్,రాజలింగం తదితరులు పాల్గోన్నారు.

**తుర్కపల్లి :** తెలంగాణ సాయుధ పోరాట తొల అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆఫీసులో సిఐటియు ఐద్వా సంఘం ఆధ్వర్యంలో



పూలమాలేసి నివాళులర్పించారు. సామాన్య గొర్రెల కాపరులు కుటుంబంలో పుట్టిన కొమురయ్య భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటంలో అమరుడై ఎంతో మందికి దిక్సూచి అయ్యాడు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, సిపిఎం మండల సీనియర్ నాయకులు కొక్కండ లింగయ్య, తలారి మాతయ్య, తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజాసమస్యలు పరిష్కరించాలని



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం నాడు స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభ ఉద్దేశించి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ నాటి వీరతెలంగాణ స్ఫూర్తితో సమస్యలు లేని తెలంగాణ కోసం ఐక్యంగా ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని, మన రాష్ట్రమునకు రావల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన వాగ్దానాల అమలుకు రాష్ట్రం నుండి ఉన్న కేంద్ర మంత్రులు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులు, విధులను, నిధులను కుదిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా అవే సమస్యలు వెంటాడుతున్నాయని, ఆసమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందటంతో గత పాలకులను ఓడిరచారని, 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గత పాలకుల మాదిరిగా కాకుండా ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన అన్ని వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జరగబోయే బడ్జెట్ సమావేశాలలో నల్లగొండ జిల్లా సాగు, తాగు నీటి ప్రాజెక్టుల పూర్తికి గత ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని కోరారు. గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణితోపాటు ప్రకటించిన నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లను వెంటనే మంజూరు చేయాలని, ఇంటి స్థలంలేని పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలని, గతంలో ఇంటి స్థలాలల కోసం కొనుగోలు చేసిన భూమిని వారికే పంపిణి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మంత్రి వర్గ ఉపసంఘం విధివిధానాలు చేయడం అలస్యం అవుతుంది కాబట్టి వెంటనే ఖరీఫ్ సాగుకు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, వ్యవసాయ స్వల్పకాలిక రుణాల కింత ఒకే సారి రెండులక్షల రూపాయలు మాఫి చేసి, కొత్త వ్యవసాయ రుణాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం బ్యాంకర్లను ఆదేశించాలని అన్నారు. కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఇస్తామన్న నగదును కూడా ఖరీఫ్ సీజన్ నుండే అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన అన్ని రకాల పించన్లను ఇవ్వాలన్నారు. దరణిలో నెలకొన్న అనేక భూ సమస్యల పరిష్కారానికి కాలపరిమితి నిర్ణయించి పర్యవేక్షణ చేయాలన్నారు. జూల్కై 4 దొడ్డి కొమరయ్య అమరుడ్కైన రోజును రైతురక్షణ దినంగా ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. వీరతెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసమే జరిగిందని అన్నారు. నాడు భూమి కోసం పోరాటాలు జరిగితే వివిధ ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వాలు నిర్వాసితులను చేసి నష్టపరిహారం కూడా సరిగా ఇవ్వడం లేదన్నారు. నిర్వాసితుల తరపున తమ పార్టీ నికరంగా నిలబడి నష్టపరిహారం ఇప్పించేందుకు ఉద్యమాలు చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సిపిఎం నాయకులు తుమ్మల వీరారెడ్డి, బండా శ్రీశ్కెలం, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం, పి. నర్సిరెడ్డి, వి. నారాయణరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, యన్ వెంకటరమణారెడ్డి, అనంతుల శంకరయ్య, బూతం అరుణ, సరోజ, , కొండ వెంకన్న, బొల్లు రవింద్రకుమార్, మన్నెం బిక్షం, సైదాచారి, పప్పుల మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూమి సమస్యను తన ఆజెండా పైకి తెచ్చిన కామ్రేడ్ దొడ్డ కొమరయ్య 78వ వర్దంతి నీ గురువారము భూదాన్ పోచంపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ నిజాం రాచరిక భూస్వామ్య వ్యవస్థ




పునాదివినగా ఉన్న ఆ రోజుల్లోనే తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి భూములను భూస్వాముల చేతుల్లోంచి ప్రజలకు పంచి పెట్టడంలో ప్రధాన పాత్ర పోషించి తెలంగాణ సాయుధ పోరాటం తొలి అమరవీరుడిగా కామ్రేడ్ దొడ్డి కొమరయ్య చరిత్రలో నిలిచిపోయారని ఆయన అన్నారు. 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇంకా భూమి సమస్య అలానే ఉందని భూమి సమస్యను పరిష్కరించిన దశలో ఏ ప్రభుత్వాలు లేవని ఆయన అన్నారు. ఇంకా భూమి భుక్తి విముక్తి కోసం పోరాటాలు సాగుతూనే ఉన్నాయని వారన్నారు. 1946 నుండి 52 వరకు సాయుధ పోరాటంలో 4,000 మంది ప్రాణాలు కోల్పోయారని 2000 గ్రామాలు ప్రజారాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నాయని 10 లక్షల ఎకరాల భూములను ప్రజలు స్వాధీన పరుచుకున్నారని కుల మతాల కచ్చితంగా ప్రజలు ఐక్యమై ఈ పోరాటం కొనసాగించారని వారు అన్నారు. వారి ఆశయ సాధనలో నేడు మలిదశ పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు సూరిబాబు, కుమార్, కృష్ణ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**మునగాల :** దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి




మేదరమెట్ల వెంకటేశ్వరావు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఆమర వీరుల స్మారక భవనంలో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78 వర్ధంతి సంధర్బంగా కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కొమురయ్య తెలంగాణ విముక్తి కోసం చేసిన త్యాగాలను స్మరించారు.ఈకార్యక్రమం లో మండల కార్యదర్శి చందా చంద్రయ్య,జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకట్ రెడ్డి,జడ్పీటీసీ దేశి రెడ్డి జ్యోతి స్టాలిన్‌మండల కమిటీ సభ్యులు షేక్ సైదా,బోళ్ళ కృష్ణా రెడ్డి,తుమ్మ సతీష్,కిన్నెర వెంకన్న,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య చిత్రపటానికి నివాళులర్పించిన అదనపు కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం చేసిన పోరాటం కాలక్రమేనా తెలంగాణ సాయుధ పోరాటానికి దారితీసిందని, ఈ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమరయ్య తెలంగాణ సాయుధ పోరాటానికి ఆద్యుడిగా నిల్చాడని అన్నారు. అలాంటి మహానుభావుల త్యాగ ఫలితమే తెలంగాణ అని అన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, హౌసింగ్ పీడీ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఇంచార్జీ అధికారి రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో మోతిలాల్, ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని దొడ్డి కొమరయ్యకు నివాళులు అర్పించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నెమిల కేదారి గౌడ్

రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేట మండల కేంద్రానికి చెందిన వారిమడ్ల సత్తయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను గురువారం స్వాతి చికెన్ సెంటర్ నెమిల నరసమ్మ కేదారి గౌడ్ దంపతులు పరమార్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, సిద్దులు, మధు, కనకరాజు, నాని, తదితరులు పాల్గొన్నారు.



# పదవికి మాత్రమే విరమణ... ప్రజాసేవకు కాదు

## ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి




కొండమల్లెపల్లి మేజర్ న్యూస్ః కొండమల్లెపల్లి పట్టణ కేంద్రంలో ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి 5 సంవత్సరాల పదవీకాలం ముగిసిన సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాలు నాయక్, తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ 5 సంవత్సరాల పదవీ కాలం విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు ఎంపిపికి, పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తన కూతురు ధైర్యం, ముక్కుసూటితనం, పట్టుదల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ విరమణ పదవీకే కానీ ప్రజాసేవకు కాదన్నారు. పదవి ఉన్నా లేకున్నా అనునిత్యం ప్రజాసేవలో ఉంటానని తెలిపారు. మండల ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. పదవీకాలంలో ఆదరించినటువంటి మండల ప్రజానికానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి తుమ్మలని కలిసిన కుంభం శ్రీనివాస్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు కోపరేటివ్ సొసైటీ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుని గురువారం నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి హైదరాబాదులో అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నల్లగొండ డిసిసిబికి అవసరమైన వివిధ రకాల రుణాలు అందించేందుకు అధిక నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా గతంలో డిసిసిబి బ్యాంకుల నుండి రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేసేందుకు కృషి చేయాలని విన్నవించారు. టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు రాష్ట్రంలోని పలువురు డిసిసిబి చైర్మన్‌లు నూతనంగా డిసిసిబి చైర్మన్‌గా ఎన్నికైన కుంభం శ్రీనివాస్ రెడ్డిని పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# వీరు తెలంగాణ విప్లవ కెరటం దొడ్డి కొమరయ్య

నడిగుడెం, మేజర్ న్యూస్ : వీర తెలంగాణ విప్లవ కెరటం దొడ్డి కొమరయ్య అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78 వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంపత్ పిచ్చయ్య, వెంకమ్మ భాగ్యమ్మ పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

## – ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు




మునుగోడు, మేజర్‌న్యూస్ : ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎస్సై చందా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని కోరటీకల్ గ్రామంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు సాండ్ టాక్సీ పాలసీ అమలుపై ఇసుక ట్రాక్టర్ యజమానులకు అవగాహన కల్పించారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇసుక రవాణా చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేయకూడదు అని తెలిపారు. ఒక వేళ చేసినచో ఇసుక పాలసీ ట్రాక్టర్ ను సీజ్ చేయడంతో పాటు కేస్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎం.నరేందర్, మండల అభివృద్ధి అధికారి కే.పూజ ,మండల పంచాయతీ అధికారి స్వరూప రాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన నారబోయిన రవి ముదిరాజ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ గురువారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పూల బొకే ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. త్వరలో మంత్రి వర్గ విస్తరణలో ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తప్పకుండా మంత్రి వర్యులు అవుతారని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏను మునుగోడు అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని కోరారని ఒక ప్రకటనలో తెలిపారు.

# నీట్ స్కామ్ పై సమగ్ర విచారణ జరిపించాలి

## ఎన్ఎస్‌యుఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్

## నీట్ రద్దు చేయడం ద్వారా నష్టపోయిన అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలి

మునుగోడు, మేజర్‌న్యూస్ : నీట్ స్కామ్ పై సమగ్ర విచారణ జరిపించాలి అని ఎన్ఎస్‌యుఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పిలుపు మేరకు భారత్ బంద్ సందర్భంగా



మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను బంధు చేసినారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నీట్ పరీక్షను రద్దుచేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. దేశ విద్యారంగాన్ని అబాసుపాలు చేస్తున్న మోదీ అని విమర్శించారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు తీగల శశి, ఎన్ఎస్‌యుఐ మండల నాయకులు సోమగోని నవీన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బిమనపల్లి సైదులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కట్టె లింగస్వామి, ఏఐఎస్ఎఫ్ విప్లవ్, విద్యార్థి సంఘం నాయకులు రావుల రమేష్, టిపిసిసి సోషల్ మీడియా పగిళ్ల చింటు, పాలకూరి చందు, యరసని సాయి తదితరులు పాల్గొన్నారు.

# కూన ఎంకమ్మ మృతి బాధాకరం

## – కంకణాల వెంకట్ రెడ్డి

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గొల్లపల్లి సమైక్యనగర్ కాలనీ చెందిన కూన ఎంకమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం సమైక్య నగర్ వద్ద ఆమె మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూన రవలయ్య,కూన యాదయ్య,కూన కృష్ణయ్య, కూన సాయిలు,కూన జంగయ్య,కూన కాంతయ్య, శ్రీను, తిరుపతయ్య పాల్గొన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 19,12,316/-

# తాజా మాజీ ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

మునగాల, మేజర్‌న్యూస్ : పదవి కాలం ముగిసిన మునగాల ఎంపీపీ బుచ్చిబాబు, ఎంపిటీసీలతో పాటు తాజా మాజీ సర్పంచ్‌లకు ఎంపిడీఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. గ్రామాల అభివృద్ధికి వారు చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భూపాల్ రెడ్డి, పలుపురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


# డాక్యుమెంట్స్ పోయినవి

నల్లగొండ పట్టణంలోని తన ఇంటి నుండి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పేపర్లు ఉన్న కవర్ ఎక్కడో పడిపోయింది. డాక్యుమెంట్ నెంబర్ 19629/2021 నల్గొండకు సంబంధించిన ఒరిజినల్ పోయినది. దొరికిన వారు కింది నెంబర్‌కు సంప్రదించండి.

**ఉట్కూరి శేఖర్ రెడ్డి, తండ్రి మల్లారెడ్డి,**
**ఇం.నెం. 6-2-988/4/1,**
**తిరుమలనగర్ కాలనీ, నల్లగొండ**
**ఫోన్ : 9440510251.**

# ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ః జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ప్రజావాణి కార్యక్రమం గ్రామ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా అడవిదేవులపల్లి మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీలలో గురువారం రోజున ప్రజావాణి కేంద్రాలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కరుణాకర్ రావు ఎంపిడివో తెలియజేస్తూ, ప్రజావాణి కార్యక్రమంలో 13 గ్రామాలలో మొత్తం 90 దరఖాస్తులు స్వీకరించగా అందులో రెవిన్యూ శాఖకు సంబంధించి 34 మిగిలినవి 56 వివిధ శాఖలకు సంబంధించినవి. ఇట్టి దరఖాస్తులు పరిశీలించి తగు చర్యలకు తీసుకొనబడునని తెలిపారు.

***మిర్యాలగూడ టౌన్ :*** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మిర్యాలగూడ



మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో వార్డు అధికారి పావని పర్యవేక్షణలో వార్డ్‌లోని ప్రజలు పలు సమస్యలపై ఫిర్యాదు చేశారు. వాటిలో ప్రధానంగా డ్రైనేజి సమస్య, రోడ్డు, పింఛన్లు గ్యాస్, కరెంట్ బిల్లు, సమస్యలపై ఫిర్యాదులు ఎక్కువ ఇచ్చారు. అన్ని సమస్యలు పరిష్కరిస్తామని వార్డు అధికారి పావని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చిన్నపంగ శ్రవణ్, ఊర రామకృష్ణ, దైద రవి, అంగన్వాడీ అధికారులు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

***నల్గొండ టౌన్ :*** గురువారం 11వ వార్డు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ప్రత్యేక అధికారి జ్యోతి కి వార్డు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ 2013లో గ్రామపంచాయతీ గా ఉన్న మామిల్లగూడెం ప్రాంతాన్ని పట్టణంలో కలిపి పట్టణ వాసులుగా ప్రకటించి ఉన్న ఉపాది హామీని తొలగించారు తప్ప అభివృద్ధికి చర్యలు చేపట్టలేదని అన్నారు. రాజీవ్ గృహకల్ప నుండి కతాల గూడెం వరకు రోడ్డు గుంతల మాయమై ఉన్నదని దానికి వెంటనే డబుల్ సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణం చేయాలని, అర్బన్ కాలనీ గ్రౌండ్ కు ప్రహరీ గోడ నిర్మించి వాకింగ్ ట్రాకర్, ఓపెన్ జిమ్, క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలని పిహెచసి సబ్ సెంటర్ కు డాక్టర్, అవసరమైన సిబ్బందిని నియమించాలని కోరారు. ఖాతాల గూడెం స్మశాన వాటికకు ప్రహరీ గోడ, స్మశాన దిమ్మెలు ,వాటరు, బాత్రూములు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. దేవరకొండ రోడ్డు నుండి పాలకూరి సంతోష్ ఇంటి మీదుగా పనస చంద్రయ్య ఇంటి వరకు,మరియు కమ్యూనిటీ హాల్ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. 11వ వార్డులో ఎక్కువమంది ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ఇండ్లు మరియు గ్రామకంఠం సంబంధించిన ఇల్లు కాబట్టి ఇంటి పన్ను డిమాండ్ నోటీసు హెూల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ అని మున్సిపాలిటీ వారు ఇంటి యజమాని పేరు లేకుండా చేయడం సరికాదని ,వెంటనే ఇంటి యజమాని పేరుతో ఇంటి పన్ను డిమాండ్ నోటీసు ఇవ్వాలని కోరారు. గుండ్లపల్లి ఎక్స్ రోడ్డు సంతోష్ నగర్ లో అంతర్గత రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సంతోష్ నగర్ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం డ్రైనేజీ చేపట్టాలని కోరారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున పిచ్చి మొక్కలు చెత్తాచెదారాలు తొలగించి పారిశుధ్య నిర్వహణ చేయడం కోసం వార్డుకు మున్సిపల్ కార్మికుల సంఖ్య పెంచాలని కోరారు. పట్టణ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న 565 జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణం ఆప్షన్ 3ను రద్దుచేసి మున్సిపల్ పరిధి బయట నుండి బైపాస్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, వార్డు ప్రజలు భిక్షమయ్య, వెంకన్న, వార్డు ప్రజావాణి అధికారులు ఆశ, అంగన్వాడీ, ఆర్.పీ ఎలక్ట్రిసిటీ హెల్పర్ వెంకట్ రెడ్డి, రమాదేవి, సునీత, సైదమ్మ, క్రాంతి, కవిత, మమత, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.



## 8వ వార్డు సమస్యలు పరిష్కారం చేయాలి : పిల్లి రామరాజు యాదవ్



గురువారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నల్గొండ పట్టణంలోని 8వ వార్డు అక్కలాయిగూడెంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నల్లగొండ పట్టణంలో ఉన్న పలు రకాల సమస్యల మీద వార్డు అధికారికి మెమోరాండం అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలోని ఉన్న సమస్యల మీద 8వ వార్డు అక్కలాయిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వార్డు అధికారికి మెమోరాండం అందజేయడం జరిగింది అని అన్నారు. పట్టణంలో ఉన్న ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలని వార్డు అధికారులను కోరారు.

***మునుగోడు :*** ప్రజా సమస్యల పరిష్కారమే కోసమే గ్రామ స్థాయిలో ప్రజావాణి అని



డిప్యూటీ తహసీల్దార్ నెలపట్ల నరేష్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం మండలంలోని సింగారం, ఊకొండి, రత్తి పల్లి గ్రామాలలో నిర్వహించిన ప్రజావాణి పాల్గొని వినతులను స్వీకరించారు. గ్రామంలో ప్రజలకు ప్రతి గురు వారం గ్రామ సంబధిత అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజలు సమస్యలను స్వీకరించి అప్పటికప్పుడే పరిష్కారం చేయాలన్నారు. ఒకవేళ పరిష్కా రం కానీ సమస్యలను పై అధికారులను సిఫారసు చేయాలని సూచించారు. గ్రామ పారిశుధ్యం ఈగలు, దోమల నివారణ చర్యలు చేపట్టి ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడాలని కోరారు. వర్షాకాలం దృష్ట్యా వీధుల్లో నీరు నిల్వ ఉండ కుండా గుంతలను ఎప్పటికప్పుడు పూడ్చి వేయాలని ఆదేశించారు.రత్తిపల్లి గ్రామం లో తెలంగాణ క్రీడా ప్రాంగణానికి కేటాయించిన భూమికి వెళ్ళే బాటను కొందరు ప్రైవేటు వ్యక్తులు గ్రామస్తులను అందులోకి వెళ్లకుండా కడీలను పాతారని అట్టి క్రీడా ప్రాంగణానికి దారి ఇప్పించాలని ప్రజా వాణిలో రత్తిపెల్లి గ్రామం మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గ్రామస్తులతో కలిసి గ్రామ ప్రత్యేక అధికారి డిప్యూటీ తహశీల్దార్ నరేష్‌కు గ్రామస్థులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శులు గీత, జానకి రాములు, రవీందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

***చింతపల్లి :*** గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవల వేదిక ప్రజాపాలనాన అని తాహిసిల్దార్



పి.విజయకుమార్, ఎండిఓ సి.సుజాత అన్నారు. గురువారము చింతపల్లి మండలం లోని 34 గ్రామపంచాయతీలలో ప్రజాపాలన వేదికలు ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామపంచాయతీలో ప్రజాపాలన దరఖాస్తు స్వీకరించారు. చింతపల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన వేదికలు ప్రజలకు తెల్వక పోలేకపోయామని వివిధ గ్రామాల ప్రజలు అన్నారు. అధికారులు ప్రతి గ్రామంలో ఒక రోజు ముందు చాటింపు వేసి తెలపాలని వారు అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ప్రతి సోమవారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరిస్తామని తహిసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో సుజాత తెలిపారు.

# దొంతగాని శ్రీనివాస్‌ను పరామర్శించిన టీడీపీ నాయకులు

నడిగూడెం, మేజర్‌న్యూస్ : ఇటీవల ప్రమాదానికి గురైన తెలుగుదేశం పార్టీ మండల అధ్యకుడు దొంతగాని శ్రీనివాస్ ను తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం పరామర్శించారు.పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఎస్ కె జహీర్, కార్యదర్శి దేవ రంగుల వీరన్న, కాగిత రామచంద్రపురం గ్రామ శాఖ అధ్యక్షడు సీతయ్య, నాయకులు లింగ స్వామి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 122 వర్ధంతి వేడుకలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : స్వామి వివేకానంద ఆశయ సాధనకు నీటి యువత ముందుకు రావాలని మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ కోరారు. గురువారం పాఠశాలలో గొడిశాల రేణుక లింగన్న గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలలో పాల్గొని మాట్లాడారు. ఆధ్యాత్మికవేత్త, యువతకు స్ఫూర్తి ప్రదాత, తన ఆలోచనలు సమర్థవంతమైన ప్రసంగాలతో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేసిన ప్రజ్ఞశాలి, స్వామి వివేకానందుడని అన్నారు. అలాంటి మహనీయుడు సూచించిన సూక్తులను నియమాలను పాటిస్తూ నేటి యువత వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, మతిన్, వీరన్న, యశ్వంత్, రాజేశ్వరి, మౌనిక, రాజేశ్వరి, నవ్య, అనూష, సునిత, యాస్మిన్, హేమలత, ప్రియాంక, హేమ, పావని తదితరులు పాల్గొన్నారు.

***భూదాన్‌పోచంపల్లి :*** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని వివేకానంద



యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారము స్వామి వివేకానంద వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షులు చేరాల నరసింహ మాట్లాడుతూ యువజన చైతన్యమే లక్ష్యంగా యువతలో ఆత్మ విశ్వాసం, పట్టుదల, దృఢ సంకల్పంపై రచనలు ప్రసంగాలతో చైతన్య పరిచిన గొప్ప వ్యక్తి యువజన స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానందుడు అని అన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గునిగంటి మల్లేష్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి గోశిక కార్తీక్, మాజీ అధ్యక్షులు భోగ రఘు, అంకం యాదగిరి, అంకం మురళి, చేరాల ప్రకాష్, వంగూరి పెంటయ్య, గౌరవ సభ్యులు రేగొండ శ్రీశైలం, వంగూరి అంజయ్య, చింతల రామచంద్రం, చెడుదుడుపు జానకి రామ్, జోగు బుచ్చిబాబు, బోడ వీరనా రాయణ, ఎర్రగుంట్ల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

***దేవరకొండ :*** దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 122వ స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ స్వామి వివేకానందం ప్రపంచ దేశాలకు ఆదర్శమని, చిన్న వయసులో ప్రపంచ దేశాలకు పరిచయమై యువతకు దిక్సూచిగా నిలిచారు. నేటికి యువత అతనిని ఆదర్శంగా తీసుకొని చెడు అలవాట్లకు బానిస కాకుండా దేశానికి, సమాజానికి ఉపయోగప డాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చొల్లేటి భాస్కరాచారి, రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అంకం చంద్రమౌళి, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాసమల్ల నాగయ్య ముదిరాజ్, జయలక్ష్మి, ముసిని సత్యం, కూరెళ్ల రామకృష్ణ, నేతాల వెంకటేష్ పాల్గొన్నారు.



# విద్యాసంస్థల బంద్ విజయవంతం



దామరచర్ల, మేజర్‌న్యూస్ : మే 5న ఎంబీబీఎస్, ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్-యూజీ 2024 ఎంట్రన్స్‌లో జరిగిన పేపర్ లీకేజీ ఘనటపై సుప్రీంకోర్డు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, అక్రమాలకు పాల్పడిన నేషలన్ టెస్టింగ్ ఏజెన్సీ శాశ్వతంగా రద్దు చేయాలని, జాతీయ స్థాయి పరీక్ష విధానాన్ని రద్దు చేసి, రాష్టాల పరిధిలోనే నిర్వహించాలని, 7900 కోట్ల స్కాలర్‌షిప్ రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం దామరచర్లలో ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం పేద విద్యార్ధులకు వైద్య విధ్యను దూరం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు, రాహుల్, మణికంత, రమేష్, సాగర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ రూరల్ :** మే 5న ఎంబీబీఎస్, ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు



నిర్వహించిన నీట్-యూజీ 2024 ఎంట్రన్స్‌లో జరిగిన పేపర్ లీకేజీ ఘనటపై సుప్రీంకోర్డు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, అక్రమాలకు పాల్పడిన నేషలన్ టెస్టింగ్ ఏజెన్సీ శాశ్వతంగా రద్దు చేయాలని, జాతీయ స్థాయి పరీక్ష విధానాన్ని రద్దు చేసి, రాష్టాల పరిధిలోనే నిర్వహించాలని, 7900 కోట్ల స్కాలర్‌షిప్ రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో వివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వదూద్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్, టౌన్ కార్యద ర్శి నుమాన్, మిర్యాలగూడ మండల కార్యదర్శి వంశీ అధ్యక్షుడు మనీ నాయకులు ప్రసన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** నీటి పరీక్షను రద్దుచేసి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని, నేషనల్



టెస్టింగ్ ఏజెన్సీ అధికారులపై చర్యలు తీసుకోవాలని, నీట్ పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని గురువారం దేశవ్యాప్తంగా కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్ ను మండల కేంద్రంలో ప్రశాంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ,పిడిఎస్యు, ఈ వై ఎల్, నాయకులు .ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు మురళి యాదవ్, పిడిఎస్యు మండల అధ్యక్షుడు ఉప్పుల మణికుమార్, ఎన్ ఎస్ యు ఐ తుంగతుర్తి నియోజకవర్గం నాయకులు మరికంటి అశోక్, నాయకులు గుండాల ప్రశాంత్,బొడ్డుపల్లి సందీప్, పూసపాటి దిలీప్, ముత్యం మహేష్,జెట్టి సాయికుమార్, కొలగాని సందీప్, కళంచెర్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** నీట్ పరీక్ష లీకేజ్ పై సమగ్ర విచారణలు జరపాలని, లీకులకూ కారణమైన ఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలని, పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేత ఆపాలని డిమాండ్ చేస్తూ ఎన్ ఎస్ యుఐ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారము భూదాన్ పోచంపల్లిలో ఉన్న అన్ని విద్యాసంస్థలు బంద్ చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి రావుల అనిల్,



ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు గంగాదేవి సాయి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నారి మహేష్, పోచంపల్లి పట్టణ అధ్యక్షుడు కుక్క అరుణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు జినుకల సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు నల్ల లక్కీ, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ శివ, నారి కృష్ణ, రవ్వగోని శివప్రసాద్, పెద్దిరెడ్డి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

**హాలియా :** జాతీయ కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా మెడికల్



విద్యార్ధులకు నిర్వహించే ప్రవేశ పరీక్షలో జరిగిన అవకతవతకలను నిరసిస్తూ, జాతీయ పరీక్షల సమగ్రతను కాపాడాలని, కేంద్ర, రాష్ట్ర విద్యాసంస్థలలో సమస్యలు పరిష్కరించాలని బంద్ నిర్వహించడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ శోభన్ నాయక్ మాట్లాడుతూ ఎన్టీఏను రద్దు చేయాలి. నీట్, యూజీసీ-నెట్, సిఎస్ఆర్ యూజీసీ కంబైన్డ్ నెట్ అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయవిచారణ జరిపించాలి. కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి జాతీయ పరీక్షల సమగ్రతకు కృషి చేయాలి, సంస్థల స్వయంప్రతిపత్తిని కాపాడాలి. ఉమ్మడి జాబితాలోని అంశమైన విద్యపై రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను లాగేసుకొని, విద్యపై పూర్తి నియంత్రణ కోసం యత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించాలన్నారు నీట్ కౌన్సిలింగ్ వెంటనే ఆపివేసి ఇటీవల పిహెచ్ఎ అడ్మిషన్ల భర్తీకై నెట్ స్కోర్ కంపల్సరీ నిబంధనను ఎత్తివేయాలి అన్నారు. నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేసి దేశంలో పాఠశాలల మూసివేత ఆలోచనను విరమించుకోవాలి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీకి నియంత్రణ చట్టం తెచ్చి, అధిక ఫీజులను నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జగదీశ్ చందు, వర్షిత్ మహేష్ ,హేమంత్,సతీష్ పాల్గొన్నారు.

**హాలియా :** హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట ఒకటో వార్డు ప్రజల చెంతనే. ప్రజావాణి కార్యక్రమాన్ని నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రతి వార్డులో ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా కార్యక్రమాన్ని నిర్ణయించడం జరిగినది. గురువారం హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట ఒకటో వార్డు నందు వార్డ్ ఆఫీసర్ ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గౌరవ సలహాదారులు ఎడవల్లి నరేందర్ రెడ్డి హాజరై ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. తదనంతరం మాట్లాడుతూ ప్రతి గురువారం ప్రతి వార్డులో ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయుట జరుగుతున్నది కావున వార్డు ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోగలరని తెలిపారు. మొట్టమొదటిగా ఒక అర్జీను వార్డుకు చెందిన అంజాద్ ఖాన్ ప్రజా ప్రతినిధుల సమక్షంలో వార్డు అధికారికి అందజేయడం జరిగినది. వార్డులో తీవ్రమైన కరెంటు కోత సమస్య ఉన్నందున ,అట్టి సమస్యలు పరిష్కరించి వార్డ్ కే, హెల్పర్ ను ఏర్పాటు చేయించే విధంగా మిషన్ భగీరథ నీరు వృధాగానియకుండా కట్టుదుటమైన చర్యలు చేపట్టి నాలాలు లేని దగ్గర నాళాలు ఏర్పాటు చేయవలెను. అదేవిధంగా వర్షాకాలం సీజన్ ను దృష్టిలో ఉంచుకొని దోమల బెడద నుండి మలేరియా టైఫాయిడ్ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు గానే అరికట్టే విధముగా ప్రతి మురుగు కాలువలలో వారానికి రెండు మూడుసార్లు బ్లీచింగ్ చేయవలసిందిగా కోరడమైనది. ప్రభుత్వ కార్యాలయంగా ఉన్నటువంటి పురాతన గ్రామ పంచాయతీని గ్రంథాలయం లాగా మార్చి యువకులకు అందుబాటులో ఉండే విధంగా సరికొత్త రూపురేఖలు తీర్చిదిద్దగలరని వార్డు అధికారులకు అర్జీ అంద చేయూట జరిగినది. ఈ కార్యక్రమంలో మొదటి వార్డు కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య యాదవ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎం డి అక్బర్ ఖాన్, యాచారం తాజా మాజీ సర్పంచ్ రాములు గౌడ్, వార్డు అధికారులు, అంగన్వాడి టీచర్, ఆశా వర్కర్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**మునుగోడు :** నీట్ పరీక్షను రద్దుచేసి, విద్యార్థులకు న్యాయం చేయాలి డివైఎఫ్ఐ



జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం దేశ వ్యాప్తంగా అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ బంద్ మండల కేంద్రంలో విజయ వంతం అయింది. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసి వేయించినారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశంలో మోదీ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారని, పేపర్ లీకులు, స్కామ్లు, పరీక్షలు రద్దు ద్వారా దేశ ప్రతిష్టను అంతర్జాతీయంగా పరువు తీశారన్నారు. నీట్ పరీక్ష తో పాటు నెట్, నెట్ సిఐఎస్సిఆర్ పరీక్షలు రద్దుచేశారంటేనే విద్యా విధానం పట్ల చిత్తశుద్ధి అర్థం అవుతోంది అని తెలిపారు. దేశంలో నూతన విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కూడా ప్రైవేట్, కార్పోరేట్ ఫీజులు దందా నియంత్రణ సమగ్ర చట్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి చాపల విప్లవ కుమార్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి యాసరాని వంశి కృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు యాసరాణి సాయి, పాలకురి సాయి కుమార్, ఎండి సిద్ధిక్, ఏఐవైఫ్ మండల నాయకులు బండారు శంకర్, ఎన్ఎస్‌యుఐ నాయకులు తీగల శశి, భార్గవ్,ఉదయ్, మణికంత, శిరీష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** మే 5న ఎంబీబీఎస్, ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు



నిర్వహించిన నీట్-యూజీ 2024 ఎంట్రన్స్‌లో జరిగిన పేపర్ లీకేజీ ఘనటపై సుప్రీంకోర్డు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, అక్రమాలకు పాల్పడిన నేషలన్ టెస్టింగ్ ఏజెన్సీ శాశ్వతంగా రద్దు చేయాలని, జాతీయ స్థాయి పరీక్ష విధానాన్ని రద్దు చేసి, రాష్టాల పరిధిలోనే నిర్వహించాలని, 7900 కోట్ల స్కాలర్‌షిప్ రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ మెంబర్ బుర్రు అనిల్ కుమార్, బీసు రాహుల్, ఉప్పుల శాంతి కుమార్, మత్స్యగిరి పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షలులో జరిగిన అవకతవగల



వలన పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విద్యాసంస్థల బంధు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్నారు. ఈనెల 6 తేదీన నీట్ కౌన్సిలింగ్ జరిగే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. 24 లక్షల మంది నీటు ఎగ్జామ్ లీకేజీ పట్ల కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడం చాలా చాలా దారుణమని ఆవేదనము వ్యక్తం చేసినారు. ఇప్పటికైనాకేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కార్యక్రమాలు మరింతగా ఉధృతం చేస్తామని హెచ్చరించినారు. బందుకు సహకరించిన అఖిలభారత విద్యార్థి సంఘాలకు,, మరియు విద్యాసంస్థలకు ధన్యవాదాలు తెలిపినారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్కె మస్తాన్, బొంకూరి రంజిత్, మరికంటి అశోక్, ఆడెపు ప్రసాద్, షేక్ పాషా, సైదులు, సందీప్ తదితరులు పాల్గొన్నారు

### మండల ప్రత్యేక అధికారులుగా

## బాధ్యతలు స్వీకరించిన పలువురు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించినట్లు ఐసిడిఎస్ పీడీ సక్కుబాయి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సి.సుజాత మండల ప్రజా పరిషత్ సిబ్బంది, సాయి, సౌరిరెడ్డి, పంచాయతీ సెక్రటరీలు, రమేష్, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

**నూతనకల్ :** మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా టి.సుధాకర్ రెడ్డి



గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారికి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి మండల ప్రత్యేక అధికారిగా జిల్లా చేనేత



జౌళి సహాయ సంచాలకులు విద్యాసాగర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కర్ గౌడ్ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

**మర్రిగూడ :** మండల పరిషత్ అధ్యక్షుని పదవీకాలం ముగిసిపోవడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారిగా మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఎంపిటిసి, జెడ్పిటిసి పదవీకాలం ముగిసిపోవడంతో ఇకనుండి మండలంలో స్పెషల్ అధికారులు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మునయ్య, తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** మండల ప్రత్యేక అధికారిగా జిల్లా బీసీ సంక్షేమ అధికారి పి. యాదయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

**సంస్థాన్ నారాయణపురం :** ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేసే అవకాశం దొరకడం మా అదృష్టంగా భావిస్తున్నామని నారాయణపురం మండల మాజీ ఎంపీటీసీలు తెలిపారు. నారయణపురం మండలం స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేప్పటిన జైపాల్ రెడ్డి, తాహశీల్థార్ కృష్ణ ను మాజీ ఎంపీటీసీలు గురువారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు కష్టపడి ప్రజలకు సేవ అందించేలా మాకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు దోనూరు శ్రావణి జైపాల్ రెడ్డి, రాజు నాయక్, దోటి జంగయ్య, డి.శివరాత్రి కవితా విద్యాసాగర్, ఈసం యాదయ్య, గడ్డం పెంటయ్య, నర్రి నర్సింహ్మా. మాజీ సర్పంచులు జైపాల్ రెడ్డి, కట్టేల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

**చివ్వెంల :** మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కె. జగదీశ్వర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యులు ఐదు సంవత్సరాల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. మండల ప్రజా పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి అక్కడి ఉద్యోగుల హాజరు పట్టిలను, ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. రోగులకు అందే సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో చక్రాల సంతోష్ కుమార్, మెడికల్ ఆఫీసర్ భవాని, సిహెచ్ఓ యాదగిరి పాల్గొన్నారు.

## చిమిర్యాలలో రైతు భరోసా పథకంపై సమావేశం

### సొసైటీ చైర్మన్ కొత్త రఘుపతి, సహకార ఆడిట్ అధికారి జి శ్రీనివాస్



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : రైతు భరోసా పథకంపై చిమిర్యాల పీఏసీఎస్ ఆవరణలో రైతులతో సమావేశం నిర్వహించారు. సొసైటీ చైర్మన్ కొత్త రఘుపతి, సహకార ఆడిట్ అధికారి జి శ్రీనివాస్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌లు హాజరై రైతులను వివరాలడిగి తెలుసుకున్నారు. ఏఓ రజిని, ఏఈఓ ఝాన్సీ, ఉపాధ్యక్షుడు పత్తిపాక రామకృష్ణ, డైరెక్టర్లు ముంద్రా నరసింహారావు, వెంకటేశ్వర్లు, నాగభూషణం, కుమారి, రైతులు కొత్త బ్రహ్మయ్య, రామచంద్రరావు, శ్రీను పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కు అందజేత

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కార్యాలయంలో ఖాతాదారుడైన వంగూరు కృష్ణ ఇటీవల మరణించగా వారికి ఎల్ఐసి వారి సౌజన్యంతో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంలో భాగంగా రూ.2 లక్షల చెక్కు మంజూరు కాగా అట్టి చెక్కుని గురువారం వారి భార్య వనజకు అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సీత శ్రీనివాస్ ,వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ , డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం ,సూరపల్లి రమేష్ , ఏలే హరి శంకర్ , రాపోలు వేణు ,కొండమడుగు ఎల్లస్వామి, కర్నాటి భార్గవి ,గుండు కావ్య సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పై రైతుల అభిప్రాయ సేకరణ

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామంలో గురువారము ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యలయం వద్ద చైర్మన్ అందెల లింగం యాదవ్ అధ్యక్షతన డి సి ఓ నాగమణి, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి సమక్షంలో రాష్ట ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా పథకంపై రైతులనుండి వారి వారి అభిప్రాయాలు మరియు సూచనల గురించి ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతుల యొక్క అభిప్రాయం మరియు సూచనలను సేకరించి జిల్లా స్థాయి అధికారి ద్వారా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రయంలో మండల వ్యవస్థాయ అధికారి ఎజాజ్ అలీఖాన్, డైరెక్టర్లు కిషన్ , పెంటయ్య,శ్రీశైలం,సీఈవో రెడ్ బస్ నరసింహ,సంఘం డైరెక్టర్లు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్ధార్ కార్యాలయంలో అవినీతి ఆగడాలను అరికట్టాలి

సంస్థాన్ నారాయణపురం(మేజర్‌న్యూస్)ః మండల తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి ఆగడాలను ఆరికట్టాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెడుతున్న సర్వేయర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పైస ఇవ్వనిదే ఒక్క పని జరుగడం లేదాని విమర్శించారు. పేద ప్రజల నుండి అధిక పీజులు వసూలు చేస్తున్న మీసేవా సెంటర్‌ల పై చర్య తీసుకోవాలి కోరారు. తహశీల్ధార్ కార్యాలయానికి డాక్యుమెంటర్ రైటర్స్‌కి మధ్య ఉన్న దళారి వ్యవస్థను అరికట్టాలి. మండల కేంద్రంలో సర్వే నెం 362, చిల్లాపురం గ్రామంలో సర్వేనెం 314, 322లో ఉన్న ప్రభుత్వ భూమిని దళితులకు పంపిణి చేయాలని తహశీల్ధార్ వినతి పత్రము అందజేశారు. ఈ కార్యాక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య, ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసు, మండల కార్యదర్శి దుబ్బక భాస్కర్, నాయకులు కలకోండ సంజీవ, చిలువేరు అంజయ్య, పోట్ట శంకరయ్య, నర్సింహ్మా, యాదయ్య పాల్గొన్నారు.

## క్రైస్తవుల సమస్యలపై మంత్రి ఉత్తమ్ సానుకూల స్పందన

### క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యులు వి జానకి ఏసయ్య

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కోదాడకు వచ్చిన మంత్రి ఉత్తమ్‌కు క్రైస్తవుల సమస్యలను వివరించగా వెంటనే సానుకూలంగా స్పందించినట్లు క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యులు వి జానకి ఏసయ్య పేర్కొన్నారు. క్రైస్తవుల కోసం శ్మశానం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం పూర్తిగా సహకరిస్తానని మంత్రి ఉత్తమ్ హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నాయకులు ఏసయ్య, క్రైస్తవులు పాల్గొన్నారు.

## ఖమ్మం క్రాస్ రోడ్డుకు ఎన్టీఆర్ చౌరస్తాగా నామకరణం చేయాలి

### మంత్రి ఉత్తమ్‌కు విన్నవించిన టీడీపీ నాయకులు

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఖమ్మం క్రాస్ రోడ్డుకు ఎన్టీఆర్ చౌరస్తాగా నామకరణం చేయాలని టీడీపీ నాయకులు ముత్తినేని సైదేశ్వరరావు ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్‌కు వినతి పత్రం అందజేశారు. ఖమ్మం క్రాస్ రోడ్డును రింగ్ రోడ్డు మాదిరిగా అభివృద్ధి చేసేందుకు మంత్రి ఉత్తమ్ నిధులు మంజూరు చేయించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో గుళ్లపల్లి సురేష్, ఉప్పుగండ్ల సరోజ శ్రీనివాస్, కనగాల నర్సింహారావు, కోదాటి గురవయ్య, హబీబ్, కొత్తా రాంబాబు, ముంద్రా రవికుమార్, చావా హరినాధ్, సురేష్, పెదనాటి నర్సింహారావు, సుబ్బారావు, రాంమోహన్‌రావు, వెంకటేశ్వరరావు ఉన్నారు.

## సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### తాజా మాజీ ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఎంపీటీసీ పదవీ కాలంలో తనకు సహకరించిన నాయకులు, అధికారులు, ప్రజలకు పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మాజీ ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఎంపీటీసీగా కూచిపూడి గ్రామాన్ని బాగా అభివృద్ధి చేయాలని తాను అనుకున్నప్పటికీ, సరిపడ నిధులు రాకపోవడం వలన ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయిన బాధ ఉందన్నారు. తనకు సేవ చేసే అవకాశం కల్పించిన కూచిపూడి గ్రామ ప్రజలకు, నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

### - మంగ ప్రవీణ్, లావుడియా రాజు

భువనగిరి మేజర్‌న్యూస్ః దేశ విద్యారంగాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బ్రష్టు పటించినదని,నీటి పరీక్షను మరల నిర్వహించాలని,నీట్ స్కామ్‌పై సుప్రీమ్ కోర్టు జడ్జీతో సమగ్ర విచారణ జరిపించాలని,నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని దేశంలో పాఠశాలల మూసివేతను ఆపాలని,ప్రైవేట్,కార్పోరేట్ ఫీజులను నియంత్రించాలని,ప్రభుత్వ విద్యా విదానంను బలోపేతం చేయాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేసారు. భారత్ బ్ద్ పిలుపులో భాగంగా భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ ఆద్వర్యంలో విద్యా సంస్దల బంద్‌ను నిర్వహించినారు. అనంతరం మాటలాడుతు కేఏంద్ర ప్రభుత్వం విద్యావిధానాన్ని తనకు ఇష్టం వచ్చిన రీతిగా మార్చుకుంటు పోతుందని ఆవేధన వ్యక్తపరిచినారు. పరీక్షలు నిర్వహణలో ఎస్టిఏ పూర్తిగా విఫలం అయినదని తెల్పారు. లీకైనట్టు నిందుతులు ఒప్పుకున్న కేంద్రం విచారణ చేయకుండ తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అలాగే రాష్ట్రంలో కూడ ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలలో ఫీజులు దందా నడుస్తున్న నియంత్రించలేక పోతున్నారని తెల్పారు. ఏలాంటి పర్మిషన్‌లు లేకుండ పాఠశాలలు నడుపుతున్న ఏలాంటి చర్యలు తీసుకోవడంలేదని తెల్పారు. మన రాష్ట్రంనకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో చింతల శివ,శివాని,ఈర్ల రాహుల్, వినయ్,మసూద్,బుగ్గ ఉదయ్,కార్తీక్,నిహర్, సతీష్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రించాలి

## తెలంగాణ బి.సి. సంఘం పట్టణ అధ్యక్షుడు సిద్దం రాజు

మిర్యాలగూడ రూలర్ మేజర్ న్యూస్ః ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రించాలని తెలంగాణ బి.సి. సంఘం పట్టణ అధ్యక్షుడు సిద్దం రాజు అన్నారు. గురువారం మాట్లాడుతూ పాఠశాలల యాజమాన్యం విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. గుర్తింపులేని పాఠశాలలను వెంటనే రద్దు చేయాలని, అదేవిధంగా అనుభవం లేని టీచర్లను గుర్తించి తొలగించాలని స్థానిక ఎంఈవోను కోరారు.

# తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకలకు పెంచాలి

## ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

తుర్కపల్లి మేజర్ న్యూస్ః తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకలకు పెంచాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున తుర్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి మాట్లాడుతూ మండల కే ంద్రంలో అనేక తండాలలో కూడుకున్న ప్రాంతం ఈ ప్రాంతం ప్రజలంతా నిరుపేద కుటుంబాలకు చెందినవారు. ఎక్కువ ప్రభుత్వ ఆసుపత్రుకలు వస్తుంటారు. కాబట్టి మెరుగైన వైద్యం కల్పించాలని అన్నారు. ఈ ఆసుపత్రి కేవంలో 6 పడకల ఆసుపత్రిగా ఉన్నది దీనిని 50 పడకల ఆసుపత్రిగా పెంచాలని అదేవిధంగా ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల కొరత ఉన్నది. ఆ కొరతను భర్తీ చేయాలని, అన్ని మౌలిక వసతులను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల అధ్యక్షురాలు ఆవుల కళమ్మ, లక్ష్మి, పోచమ్మ, అనురాధ, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పై అభిప్రాయాల సేకరణ

బీబీనగర్, మేజర్‌న్యూస్ : రైతు అభిప్రాయాల మేరకు ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు పై సరికొత్త విధానాన్ని అమలు చేయనున్నట్లు జిల్లా సహకార అధికారి నాగమణి అన్నారు.గురువారం మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సంఘం ఉపాధ్యక్షులు గడ్డం బాలకృష్ణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సర్వ సభ్య సమావేశంలో ఆమె హాజరై మాట్లాడారు.ఈ సమావేశంలో గ్రామంలోని వివిధ రైతుల నుండి అభిప్రాయాలను సేకరించారు.పడావు,గుట్ట భూములను ఇవ్వకుండా,ఐదెకరాల వరకు పంట సాగు చేసే వారికి పెట్టుబడి సాయం ఇవ్వాలని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు.మరికొందరు రైతులు పదెకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని కోరగా,మరికొందరు సాగు చేసే వారందరికి ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో డైరెక్టర్ వాకిటి సంజీవా రెడ్డి,బద్దం అంజిరెడ్డి,పంజాల సత్తయ్య గౌడ్,సురకంటి బాల్ రెడ్డి,బానోతు మధు నాయక్,మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్,వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా నోటు పుస్తకాలను అందించిన డా॥ర్యాకల శ్రీనివాస్

భువనగిరి మేజర్‌న్యూస్ఃసమాజ సేవయే పరామావర్ధిగా నిత్యం సమాజం కోసం సామాజిక సేవలను నిర్వహిస్తున్న డా॥ర్యాకల శ్రీనివాస్.మండల పరిదిలోని తాజ్‌పూర్ గ్రామములోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్ధులకు పూర్వ విద్యార్ధుల అసోసియేషన్ ఆనంతారం సహకారంతో డా॥ర్యాకల శ్రీనివాస్ సౌజన్యంతో విద్యార్ధులకు నోట్ పుస్తకాలను అందజేసారు.ఈ సందర్భంగా డా॥ర్యాకల శ్రీనివాస్ మాటలాడుతు పాఠశాలలో నెలకొని ఉన్న మౌళిక వసతులను గాని,మరే ఇతర సదుపాయాలను గాని అందించుటకు తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని తెల్పారు.ఈ కార్యక్రమములో పూర్వ విద్యార్ధుల అసోసియేషన్ చైర్మన్ మరియు రిడైర్డ్ ఉపాధ్యాయులు ఎండి సలీమ్,అసోసియోషన్ అధ్యక్షులు పక్కిర్ కొండల్‌రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మారపు సురేష్ తదితరులు పాల్గోన్నారు.

# "విజ్ఞాన్ హైస్కూల్"లో ఐఐటి, నీట్ విద్యా విధానంపై అవగాహన సదస్సు

భువనగిరి మేజర్‌న్యూస్ఃనేటి విద్యా విధానంలో ఐఐటి, నీట్‌కు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించిన భువనగిరి పట్టణానికి చెందిన "విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్"యాజమాన్యం వారు తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్ధులకు ఐఐటి మరియు నీట్‌పై అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యంతో డాక్టర్ కూర రామ్మోహన్‌రెడ్డి(మాజీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు తెలంగాణ రాష్ట్రంనకు చెందిన వీరి చేత అవగాహన సదస్సును ఏర్పాటు చేసారు డా॥ జలంధర్ రెడ్డి.ఈ అవగాహన సదస్సులో కూర రామ్మోహన్‌రెడ్డి మాటలాడుతు విద్యార్ధులకు మ్యాథ్స్,ఫిజిక్స్‌చకెమిస్ట్రి,బయాలజీలో భోదించే అధ్యపకులను అభినందింస్తు,విద్యార్ధులలో దాగి ఉన్న నైపుణ్యంను వెలికితీయడంలో వీరి కృషి అమోగం అని తెల్పారు.ప్రతి విద్యార్ధులలో దాగి ఉన్న శక్తి సామర్ధ్యలను గమనించి ,వారిని ఉన్నత శిఖరాలకు ఆధిరోహించే విధంగా ప్రోత్సహించాలని అధ్యాపకులను కోరారు.ఐఐటి మరియు నీట్ ఉన్న మేళువకులను వివరించారు.తాను ఈ విద్యార్ధులకు అన్ని వెళలా సలహలు,సూచనలు అందించేందుకు తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని తెల్పారు.అనంతరంఉమ్మడి నల్లగొండ జిల్లా మొట్టమొదటి సారిగా ఐఐటి మరియు నీట్ విద్యార్ధుల కోసం శిక్షణ సంస్దను స్దాపించి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారిని విజ్ఞాన సూల్ యాజమాన్యంగా ఘనంగా సన్మానించారు.అనంతరం "విజ్ఞాన్ గ్రూప్ ఆఫ స్కూల్స్" చైర్మన్ డాక్టర్ పగిడాల జలందర్ రెడ్డి మాటలాడుతు తము పిలిచిన వెంటనే తమ వన్నపాన్ని మన్నించి ఇక్కడికి వచ్చి తమ అమూల్యమైన సలహలు,సూచనలు ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదంలు తెల్పారు.ఈ కార్యక్రమములో పాఠశాల కరస్పాండెంట్ పగిడాల పురెందర్ రెడ్డి,అధ్యాపకులు,విద్యార్ధులు పాల్గోన్నారు.

# ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులు

శాలిగౌరారం మేజర్ న్యూస్ః శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన నూక భద్రయ్య కుమారుడు నూక సాయి గణేష్ ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యాడు. సాయి గణేష్ పెర్కకొండారం జడ్పీ స్కూల్‌లో ఎస్ఎస్‌సి 10/10 జిపిఎ సాధించి మండలంలో టాపర్‌గా నిలిచాడు. శాలిగౌరారం మార్కెట్‌కు చెందిన బొడ్డు శంకర్ కుమార్తె బొడ్డు యజ్ఞశ్రీ శాలిగౌరారం జెడ్పీ స్కూల్‌లో ఎస్ఎస్‌సి 9.7 జిపిఎ సాధించి ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యింది. శాలిగౌరారం గ్రామానికి చెందిన కర్నాటి శంకర్ కుమార్తె కర్నాటి తేజశ్విని వల్లాల మోడల్ స్కూల్‌లో ఎస్ఎస్‌సి చదవి 9.7 జిపిఎ సాధించి ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యింది. ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులను ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

***రాజాపేట :*** బాసర ట్రిపుల్ ఐటికి రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కొంగరి రాకేష్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ గురువారం తెలిపారు. ట్రిపుల్ ఐటికి ఎంపికైన రాకేష్‌ను ఉపాధ్యాయులు, ఏఏపీసీ చైర్మన్, గ్రామ ప్రముఖులు, తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ట్రిపుల్ ఐటిలో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అకాంక్షించారు.

***సంస్థాన్ నారాయణపురం :*** నారాయణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి మెట్టు హర్షవర్ధన్ బాసర ట్రిబుల్ ఐటిలో ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బాసర ట్రిబుల్ ఐటిలో సీటు సాధించిన హర్షవర్ధన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేగేట్టి రమాదేవి అభినందించారు.

***చింతపల్లి :*** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడకండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటేశ్వర నగర్ విద్యార్థినిలు నిన్న ప్రకటించిన బాసర ట్రిబుల్ ఐటీ ఫలితాలలో సురిగి సింధు, రాగిపని హర్షిత ఎన్సిసి కోటలో అడ్మిషన్ పొంది పాఠశాల ఉపాధ్యాయులకు, గ్రామానికి గౌరవాన్ని తెచ్చారు. వీరు గత పదవ తరగతి ఫలితాలలో 9.8 పాయింట్స్ సాధించి మండలంలోని ప్రథమ స్థానాన్ని పొందారు.వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఆడపాల వాణీ, ఇన్చార్జి ఉపాధ్యాయులు కృష్ణవేణి, ఉపాధ్యాయులు అభినందించారు. 2013లో బి. రవి కుమార్ సైన్స్ టీచర్ ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రారంభించబడిన ఎన్ సి సి .రెహన .పి ఈ టి .గారి కృషి ఫలితంగా విజయం సాధించారు. వీరికి పిఆర్టియు మండల అధ్యక్షుడు హెూలీ .సుధీర్ కుమార్, అన్వర్ , ఎన్‌సిసి.ఉపాధ్యాయులు విద్యార్థినిలకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

# ఇంటి చుట్టుప్రక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## వైద్యాధికారి డాక్టర్ దీపక్

మఠ్రిగూడ మేజర్ న్యూస్ః ఇంటి చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి డాక్టర్ దీపక్ తెలిపారు. గురువారం ఆయన మండలంలో దామెర భీమనపల్లి, బోజ తండాలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచితే క్రిములు చేరి అనారోగ్యానికి గురవుతారని ప్రజలకు అవగాహన కల్పించారు. కలుషితమైప నీటిని వాడటం వల్ల అంటు వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. సాధ్యమైనంతవరకు వేడి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉండాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుజాత, విజయ్, ప్రసాద్, కమలా, ఏఎన్ఎం సరిత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రం లో వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యం లో చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతం అయింది.ఈ సంధర్భంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యం లో మండలం లోని పాఠశాలల యాజమాన్యాలకు ముందు రోజు బంద్ కు సహరిం చాలని నోటీసులు జారీ చేసారు.కాగా పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సెలవు ప్రకటించి బంద్ కు సహకరించాయని ఏఎస్ఎఫ్ఐజిల్లా సహాయ కార్యదర్శి జి శివతెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతు లీకేజీఖీ భాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈకార్యక్రమం లో మండల ఏఐఎస్ఎఫ్ నాయకులు యశ్వంత్,శివ,వెంకటేష్,చందు,ముస్థఫా,సందీప్,వాసు,గోపి పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ పిల్లలను అంగన్ వాఢీ సెంటర్లకు తీసుకురాగలరు

## – డిడబ్ల్యూ సిడిపిఓ

భువనగిరి మేజర్‌న్యూస్ః0–6సంవత్సరాలు ఉన్న ప్రతి పిల్ల వానిని ఈ శనివారం అనగా 06.07.2024 రోజు భువనగిరి పట్టణం మరియు మండల పరిదిలోని అయా అంగన్ వాఢీ సెంటర్లకు ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్ధులను తీసుకు వచ్చి బరువు తీయుంచుకోగలరని డిడబ్ల్యూ సిడిపిఓలు తెల్పారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లల బరువు,ఎత్తు,భుజం చుట్టు కొలతలు ఏ విధంగా ఉన్నాయో చూస్తారని,వారి పిల్లలు వయస్సు తగిన బరువు,ఎత్తు తెలుసుకుంటారని తెల్పారు.ఇది మన భావి భారత పౌరుల భవిష్యత్‌ను 0–6 లోపు పిల్లలందరిని తీసుకుని అంగన్ వాఢీ కేంద్రాలకు తీసుకుని రాగలరని కోరారు.

# వసతి గృహాలు ఆకస్మికంగా తనిఖి చేసిన జిఈసిఓ పూలమ్మ

మునగాల,మేజర్‌న్యూస్:మండల కేంద్రం లోని కస్తూరిభా,ఆదర్శ పాఠ శాల ల వసతి గృహాలను చేసిన జిఈసిఓ పూలమ్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సంధర్భంగా కిచెన్,డైనింగ్ హాల్,స్టోర్ రూమ్ లు పరిశీలించారు.అనంతరం విద్యార్ధులను హాస్టల్ వసుతులు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.విద్యార్ధులు ప్రభుత్వం కల్పించే సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట కస్తూరి భా ప్రత్యేక అధికారిసునీత రాణీ,ఉపాధ్యాయులు జ్యోతి, భూలక్ష్మి,స్వాతి,విజయలక్ష్మి సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

## – సామ శ్రీనివాస్ రెడ్డి

ఆత్మకూర్(యం)మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని కప్రాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు మరియు ప్రజలు ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని కాంగ్రేస్ పార్టీ నాయకులు సామ శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో కోరుతు కప్రాయిపల్లి నుండి యాదగిరిగుట్ట వరకు పాదయాత్రను నిర్వహించారు.ఈ సందర్భంగా మాటలాడుతు కాంగ్రేస్ పార్టీ కష్ట కాలంలో కార్యకర్తలకు అండగా ఉన్నాడని,కరోనా సమయంలో నియోజక వర్గ వ్యాప్తంగా ఆదుకున్న గొప్ప నాయకుడు అని,తన ఫౌండేషన్ బీర్ల ఫౌండేషన్ ఆద్వర్యం లో ప్రతి గ్రామములో ప్రతి ఇంటికి నిత్యావసర సరుకులను అందించారని తెల్పారు. ఉచిత అంబులెన్స్ సౌకర్యం,ప్రతి గ్రామములో వాటర్ ఫీల్టర్లను ఏర్పాటు చేసిన నాయకుడుబఅర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని కాంగ్రేస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ పాదయాత్రలో మండల కాంగ్రేస్ వర్కింగ్ ప్రసిడెంట్ ముద్దసాని సిద్దులు, హన్మంతు గౌడ్,భాషబోయిన పాపయ్య,బండ అయిలయ్య పాల్గోన్నారు.

# సైదిరెడ్డి మృతి... పార్టీకి తీరని లోటు

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



కనగల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని బాబాసాయిగూడేం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నల్లగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లబోలు సైదిరెడ్డి(52) గురువారం ఉదయం తన స్వంత వ్యవసాయ క్షేత్రంలో నారుమడి దున్నుటకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. చుట్టు పక్కల వారు గమనించి చూడగ అప్పటికే మృతి చెందాడు.మృత దేహన్ని కనగల్ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులను రోడ్డు భవనాలు,సీనిమాటోగ్రపీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పరమార్శించి కుటుంబ సభ్యులను ఓదార్చరు. సైదిరెడ్డి కుటుంబాన్ని అన్ని విదాల ఆదుకుంటామన్నారు. మృతునికి ఇద్దరు కుమార్తేలు, ఒక కుమారుడు ఉన్నారు.మంత్రి వెంట నల్లగొండ మున్నిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్,పాశం సంపత్‌రెడ్డి,మందడి రాంచంద్రారెడ్డి, ఒగ్గురీ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# 22.73 కోట్ల నిధులతో నిర్మాణాల శంకుస్థాపన చేసిన మంత్రి ఉత్తమ్

## అధికార భవనాలు, అర్ అండ్ బి, పంచాయితీ రాజ్ రోడ్ల నిర్మాణానికి పెద్దపీట

## పంద్రాగస్టు లోపు 2 లక్షల రుణమాఫీ

## త్వరలో కొత్త రేషన్ కార్డుల మంజూరుపై హామీ

పాలకవీడు, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలో పలు నిర్మాణాలకు రాష్ట్ర పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మండలాల ఏర్పాటు చేసి అభివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు. మండల కేంద్రంలో ఒక కోటి చొప్పున తహసిల్దార్, ఎంపిడివో, పోలీస్ స్టేషన్ సొంత భవనాలు నిర్మాణంతో పాటు మండల పరిధిలోని ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణానికి పెద్ద పీట వేస్తున్నామనాన్రు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి 1.43 కోట్లు మంజూరు చేసినట్లు స్పష్టం చేశారు. మొత్తంగా 22.73 కోట్ల నిధులతో నూతన నిర్మాణాలు చేపట్టనునాన్రు. అధికారంలోకి వచ్చి 6 నెలల్లో పాలకీడు మండల అభివృద్ధికి 240 కోట్లు కేటాయించామన్నారు. తనపై నమ్మకంతో సార్వత్రిక, ఎంపి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించిన మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఆగస్ట్ 15 లోపు 2 లక్షల రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. ఏక కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 31 వేల కోట్లతో రుణమాఫీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రెండు టర్మ్‌లలో కేవలం 25 వేల కోట్లు మాఫీ చేసిందన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్యా గోపాల్, మోతిలాల్, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మీ, నరసింహరావు, వెచ్చా సందీప్, పెరూరి నాగయ్య అధికార యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.



# పాలకవర్గ వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పాలకవర్గం వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ప్రభుత్వ విప్ ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పాలకవర్గం వీడ్కోలు సమావేశంలో రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలను సన్మానించారు. అంతకు ముందు దొడ్డికొమురయ్య వర్ధంతి, అల్లూరి సీతారామరాజు జయంతి, స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి పర్యటించారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చిన మంత్రికి ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్, డిసిపి ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ 100% జాతీయ రహదారులను అభివృద్ధి చేశాను.జిల్లాలో 100 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి. ఎంపీగా గెలిపించినప్పుడే పనులు చేశాను. ఇప్పుడు మంత్రిని అయ్యాను రెట్టింపు పనులు చేస్తాను. యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రభుత్వం వచ్చింది. ఎంపీని కూడా ఇక్కడ గెలిపించుకున్నాము. హైదరాబాద్ నుండి భువనగిరి వరకు ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డు ఏర్పాటు చేస్తాం. ఉప్పల్ నుండి యాదగిరిగుట్టకు అరగంటలో వచ్చే విధంగా రోడ్డు ఏర్పాటు ఉంటుంది. ఉప్పల్ నుండి యాదగిరిగుట్ట పోయే ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఈ రోడ్డు ఉపయోగపడుతుంది.యాదాద్రి దేవాలయాన్ని అభివృద్ధి చేశారు కానీ రహదారులను మర్చిపోయారు.గతంలో ఎన్నోసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడు రహదారి అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తున్నాను. యాదాద్రి యాదగిరిగుట్టగా పేరు మార్చాలని సీఎం తెలిపారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి స్వామి వారి విరాజిల్లుతారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉపాధి అవకాశాలు కల్పించడానికి శ్రద్ధ చూపెడుతున్నామని అన్నారు.

# డబల్ బెడ్ రూమ్‌లలో సెప్టిక్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయాలి

## – కల్లూరి మల్లేశం



ఆత్మకూర్(యం)మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలో నిర్మించిన పేదల డబల్ బెడ్ రూమ్ ఇండ్లలలో బహిర్భూమికి వసతులు లేవని వెంటనే సెప్టిక్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సిపిఎం పోరుబాటలో భాగంగా మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు.అక్కడ నివాసం ఉంటున్న వారిని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం లేకపోవడంతో అక్కడి ప్రజలు చెట్ల చాటుకి పోవడం చాలా భాధకరం అని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ కూడ లేదని తెల్పారు.కరెంట్ తీగలను అనుకునే ఇండ్ల నిర్మాణం చేసారని తెల్పారు. వర్షాకాలంలో గొడలకు నిమ్ము వచ్చి కరెంట్ షాట్ సర్క్యూట్ అయి ప్రమాదాలు జరిగే అవకాశం కలదని తెల్పారు. కిటికిలకు ఫ్రేమ్‌లు తప్ప వాటికి గ్లాస్‌లు అమర్చలేదని, రాత్రి వెళ్లలో లైట్ వెలుతురికి పురుగులు వస్తున్నాయని తెల్పారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కాలనీలో మౌళిక వసతులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. లేనియెడల సిపిఎం ఆద్వర్యంలో స్దానిక ఎంఆర్ఓ కార్యలయంను ముట్టుడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమములో మండల కార్యదర్శి వేముల బిక్షం, మండల కమీటి సభ్యులు చెర్కు మల్లేశం, గుండబోయిన స్వామి, తుమ్మల సత్యనారాయణ రెడ్డి,నాయకులు కందడి వెంకట్‌రెడ్డి, కమల్, రితీష్, డబల్ బెడ్ రూమ్‌లో నివాసం ఉంట్టున్న గర్దాసు లింగయ్య, లక్ష్మిచమాంద్ర మహేందర్, సంతోష్,పద్మ,పుష్ప పాల్గోన్నారు.

# తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మత్స్యగిరికి సన్మానం




మోత్కూర్ మేజర్ న్యూస్ః తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్యగిరి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామ చంద్రు గౌడ్ ఆధ్వర్యంలో కోమటి మత్సగిరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అవిశెటి అవిలమల్లు మాట్లాడుతూ దాతల సహకారంతో మోత్కూరు శాఖా గ్రంథాలయ అభివృద్ధికి చేసిన సేవల ఫలితంగా గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి వచ్చిందని, మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాక్షించారు. పలువురు మత్స్యగిరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఉయ్యాల అంజయ్య, జంగ వెంకట నర్సయ్య, మెంట నాగేష్, బండారు వెంకట్ రెడ్డి, జంగ సతీష్, తదితరులు పాల్గొన్నారు.